Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

ఆదివారం, సెప్టెంబరు 28, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నీరవ్ మోదీ బావమరిదికి క్షమాభిక్ష



ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ను రూ.13 వేల కోట్లకు మోసం చేసి విదేశాలకు పరారైన కేసులో వాణిజ్యవేత్త నీరవ్ మోదీ బావమరిది మయాంక్ మెహతా అప్రూవర్‌గా మారాడు. దీంతో సీబీఐ ప్రత్యేక కోర్టు అతడికి క్షమాభిక్ష ప్రసాదించింది. ఈ కేసుకు సంబంధించి ప్రతి విషయం, కుంభకోణానికి దారి తీసిన విధానం, దానికి సంబంధించిన విషయాలు, ప్రమేయం ఉన్న వ్యక్తుల నిజ వివరాలు పూర్తిగా, నిజాయితీగా వెల్లడిస్తానని మెహతా క్షమాపణ దరఖాస్తును దాఖలు చేశారు.

## విజయ్ ప్రచారంలో తొక్కిసలాట..

# 38మంది మృతి

### విజయ్ ప్రచారసభకు భారీగా హాజరైన అభిమానులు

- 25 మంది పరిస్థితి విషమం..
- మరో45 మందికి గాయాలు
- మృతుల్లో 8 మంది పిల్లలు,16 మంది మహిళలు
- కరూర్‌లో విషాదం ..
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనాస్థలికి సీఎం స్టాలిన్..
- నేడు పరామర్శ



చెన్నై: తమిళనాడులో కనీవిని ఎరుగని ఘోరం చేటు చేసుకుంది. సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ శనివారం రాత్రి తమిళనాడులోని కరూర్‌లో నిర్వ హించిన 'మీట్ ది పీపుల్' ప్రచారంలో భారీ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పో యారు. 25 మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో 8 మంది పిల్లలు, 16 మహిళలు ఉన్నారు. వీరు కాకుండా 45 మందికి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ ఘటనపై పోలీసుల భద్ర తా వైఫల్యంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా క్ష త గాత్రులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు భారీ స్థాయిలో వైద్య బృందాలను రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దించింది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షలు, క్షతగాత్రుల కు లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఘటనపై విచార ణకు రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ ఏకసభ్య కమిషన్ ఏర్పా టు చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సచివాల యంలో సమీక్ష అనంతరం పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించడానికి అర్ధరాత్రి ఘటనా స్థలికి సీఎం స్టాలిన్ బయలుదేరా రు. ఈ దుర్ఘటనపై 24 గంటల్లో నివేదికను సమ ర్పించాలని రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

### సభాస్థలికి ఏడు గంటల ఆలస్యంగా..

సినీ నటుడు విజయ్ తమిళగ వెట్రి కళగం పేరిట గత ఏడాది ఫిబ్రవరిలో రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా ప్రజలలోకి చొచ్చుకు వెళ్లేందుకు ఈ నెల 13వ తేదీ నుంచి మీట్ ది పీపుల్ పేరుతో ప్రచార సభ నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి శనివారం రెండు జిల్లాలను ఎంపిక చేసుకుని ఆయన పర్యటన చేస్తున్నారు. ఇందులో అధికార డీఎంకేను తీవ్రంగా విజయ్ టార్గెట్ చేస్తున్నా రు. అలాగే బీజేపీని ఫాసిస్టులు అంటూ తీవ్రంగా విరుచుకు పడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా

(మిగతా 2వ పేజీలో)



## ఇక విదేశీ పర్యాటకులకు..

# గమ్యస్థానం తెలంగాణ

- భారత్-పాక్ యుద్ధం జరుగుతున్న తరుణంలోనూ ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం
- పర్యాటకంలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు సాధిస్తాం
- ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన టూరిజం కాంక్లేవ్‌లో సీఎం రేవంత్
- 15 వేల కోట్లకుపైగా పెట్టుబడులతో ముందుకొచ్చిన సంస్థలతో ఒప్పందం


హైదరాబాద్: 'భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో తెలంగాణలో ప్రపంచ సుందరి పోటీలను ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించి చూపాం. తెలంగాణ ఎంత భద్రమైన ప్రాంతమో అది ప్రపంచానికి తెలియజెప్పింది. రాష్ట్రం ఏర్పడక ముందు, రాష్ట్రం వచ్చిన తర్వాత కొనసాగిన ప్రభుత్వ విధానాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా రంగాలలోనే కాదు..తెలంగాణలో పర్యాటక రంగంలో కూడా భారీ పెట్టుబడులు రాబోతున్నాయి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని శిల్పారామంలో నిర్వహించిన టూరిజం కాంక్లేవ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన ఆయా సంస్థల ప్రతినిధులకు అవగాహన ఒప్పంద పత్రాలను అందజేశారు. 'తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా పర్యాటక విధానం రూపొందలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ దేశాలు, దేశంలోని పలు రాష్ట్రాల పర్యాటక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రానికి మెరుగైన పర్యాటక విధానాన్ని రూపొందించాం. అది రూపొందిన ఏడాదిలోనే రూ.15 వేల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను

(మిగతా 2వ పేజీలో)



## 'స్థానిక' ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం

- పద్మశాలీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం, తుమ్మల



## బీసీ రిజర్వేషన్ల పెంపుపై అంత తొందరెందుకు?

: రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

# భయపెట్టిన మూసీ

### భారీ వర్షాలకు హైదరాబాద్‌లో పోటెత్తిన వరద

- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ గేట్లెత్తటంతో ఉగ్రరూపం....
- నీట మునిగిన పరీవాహక ప్రాంతాలు.. ఎంజీబీఎస్ మూసివేత
- లోలెవెల్ వంతెనలు క్లోజ్.. వాహనాల దారిమళ్లింపు
- వేలమంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- శనివారం సాయంత్రానికి తగ్గిన వరద ఉధృతి
- కొట్టుకుపోయిన ఏడుపాయల గుడి ప్రసాదం కౌంటర్





## ప్లాన్‌తోనే ఎంజీబీఎస్‌ను ముంచేశారు: కేటీఆర్

వికారాబాద్: వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్‌పై రగిలిపోతున్నారన్నారు. కేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమన్నారు. "కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలి. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుబంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తాడు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసు. రాజకీయంగా జన్మనిచ్చిన

(మిగతా 2వ పేజీలో)

## స్వదేశీ 4జి నెట్‌వర్క్ వచ్చేసింది



టెలికమ్యునికేషన్ రంగంలో భారతదేశం మరో ఘనత సాధించింది. ఈ రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రోత్సహకంగా ప్రధా ని నరేంద్ర మోదీ శనివారం బిఎస్ ఎన్ ఎల్ కు చెందిన 4జి న్యూఢిల్లీ: టెలికమ్యునికేషన్ రంగంలో భారతదేశం మరో ఘనత సాధించింది. ఈ రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రోత్సహకంగా ప్రధా ని నరేంద్ర మోదీ శనివారం బిఎస్ ఎన్ ఎల్ కు చెందిన 4జి నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. నా ణ్యమైన టెలికాం పరికరాలను స్వయంగా త యారు చేసే ప్రతిష్టాత్మక లీగ్ లో భారతదేశం ప్రవేశించింది.భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ రజతోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా 97,500 కు పైగా మొబైల్ 4 జి టవర్లను ప్రారంభించారు. వాటిలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కి చెందిన 92,600 4జి టెక్నాలజీ సై ట్లు

(మిగతా 2వ పేజీలో)

# విజయ్ ప్రచారంలో తొక్కిసలాట.. 38మంది మృతి



శనివారం ఉదయం నామక్కల్‌లో ఆయన పర్యటించారు. ఇక్కడి కేఎస్ థియేటర్ వద్ద ఉదయం తొమ్మిది గంటలకు జరగాల్సిన ప్రచార సభ మధ్యాహ్నం రెండున్నర గంటలకు జరిగింది. నామక్కల్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి, జనసమూహం నడుమ రాత్రి ఏడుగంటలకు కరూర్ నగరంలోని వేలు స్వా మి పురం సభాస్థలికి చేరుకున్నారు. దాదాపు ఏడు గంటల పాటు వేచివున్న వేలాది మంది జనం... విజయ్‌ను చూడాలని ఒక్కసారిగా ఎగబడడంతో తొలుత చిన్న స్థాయి తోపులాట చోటు చేసుకుంది. పలువురు అస్వస్థతకు గురయ్యే పరిస్థితి నెలకొనడంతో తన వాహనం నుంచి పదుల సంఖ్యలో వాటర్ బాటిళ్లను విజయ్ వారికి అందజేశారు. త్వరితగతిన ప్రచారం ముగించి అక్కడి నుంచి వెళ్లి పోయారు. విజయ్ వెళ్లిన కాసేపట్లోనే తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇరుకైన రోడ్లతో కూడిన ప్రాంతం, పరిసరాలు కావడంతో ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితులలో జనం తల్లడిల్లారు. జనం రద్దీ ఒక్క సారిగా పెరగడంతో తోపులాట, తొక్కిస లాటతో అక్కడి వాతావరణం తీవ్ర ఉత్కంఠ భరితంగా మారింది. ఊపిరి ఆడక పోవడంతో సొమ్మ సిల్లే వారి సంఖ్య పెరిగింది. క్షణాలలో పదుల సంఖ్యలో అంబులెన్స్‌లు అక్క డికి చేరుకున్నాయి. అస్వస్థతకు గురైన వారందర్నీ ఆస్ప త్రులకు తరలించారు. పదుల సంఖ్యలో అంబులెన్స్‌లు నిమి షాల వ్యవధిలో బాధితులతో ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకు న్నాయి. ఒక్కో అంబులెన్స్‌లో ఇద్దరు, ముగ్గుర్ని తీసు కొచ్చారు. ఒకే స్ట్రెక్చర్‌లో ఇద్దరి లోనికి తీసుకెళ్లాల్సి వచ్చింది. మరి కొందరిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రం 45 మంది చికిత్సలో ఉండగా, ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలో ఉన్న వారి వివరాలను సేకరిస్తున్నారు. ప్రచార సభకు వెళ్లిన తమ వాళ్ల ఆచూకీ తెలియకపోవడంతో పలు కుటుంబాలు తీవ్రంగా రోదిస్తూ ఆస్పత్రులకు పరుగులు తీశాయి. ఆస్పత్రి మార్చురీ పరిసరాలు ఆప్తులను కోల్పోయిన వారి రోదనలు మిన్నంటాయి. పరిస్థితి దారుణంగా మారడంతో నామక్కల్, తిరుచ్చి జిల్లాల నుంచి వైద్య బృందాలు హుటా హుటిన కరూర్‌కు చేరుకున్నాయి. కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేల్, ఎమ్మెల్యే , మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని బాధితులను తక్షణ చర్యలు అందేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పరిస్థితి తక్షణ సమీక్షకు విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్, ఆరోగ్య మంత్రి ఎం సుబ్రమణియన్‌ను కరూర్‌కు పంపించారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఉన్న వారందరికీ ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ ప్రకటించారు. ఇక, సీఎం స్టాలిన్ రాత్రి తొమ్మిదిన్నర గంటలకు సచివాలయానికి చేరుకుని కరూర్ పరిస్థితిపై సమీక్షించారు. అటు తర్వాత అర్ధరాత్రి ఘటనా స్థలికి బయలుదేరారు. కాగా సభా సమయంలో విజయ్ పార్టీ వర్గాలు అటుగా వచ్చిన ఒక అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా, డ్రైవర్ పైదాడి చేసినట్టు తెలుస్తోంది. ఈ సమయంలో పోలీసులు లాఠీలకు పనిచెప్పడంతో పరిస్థితి చేజారినట్లు సమాచారం. పోలీసుల ముందస్తు భద్రతా చర్యలలో వైఫల్యాలపై విమర్శలు నెలకొన్నాయి. కాగా, ఈ ప్రమాద ఘటనపై అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి, సినీ నటుడు రజనీకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఈ ప్రమాద ఘటనపై తిరుచ్చి విమానాశ్రయంలో విజయ్‌ను మీడియా ప్రశ్నించడంతో, ఆయన మౌనంగా విషణ్ణ వదనంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.

తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికల ప్రచార సభలను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయా సభలకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. పోలీసులు వీటికి తగినంత భద్రత కల్పించాల్సి ఉంది. అప్పుడే తొక్కిసలాటలను నివారించొచ్చు. కానీ పోలీసులు విజయ్ సభకు తగినంత భద్రత కల్పించకపోవడం వల్లే తాజా దుర్ఘటన జరిగిందని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. విజయ్ అభిమానులు సైతం ఈ విషయంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని, పోలీసులను తప్పుపడుతున్నారు. తగినంత మంది పోలీసులను కేటాయించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదని అంటున్నారు. విజయ్ ప్రచార సభ కోసం కరూర్‌లో సభాస్థలిని పోలీసులే ఎంపిక చేసినట్లు వెలుగులోకి వచ్చింది. విజయ్‌పార్టీ వర్గాలు మరో ప్రదేశాన్ని కోరితే, చివరకు పోలీసులు ఇక్కడ అనుమతి ఇచ్చినట్టు పేర్కొంటున్నారు. ఇరుకైన రోడ్లతో కూడిన ఈ ప్రాంతంలో వేలాది మంది చేరడమే ఘటనకు దారితీసినట్లు విమర్శలు వస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్ల పెంపుపై అంత తొందరెందుకు?: హైకోర్టు

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అంత తొందరెందుకని సర్కార్‌ను హైకోర్టు ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లు ఆమోదం పొందే వరకు ఆగొచ్చు కదా.. పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయకుండా జీఓ జారీ చేస్తే రిజర్వేషన్ల పెంపుపై మీ స్ఫూర్తి దెబ్బతింటుందని కదా అని ప్రశ్నించింది. చట్ట ప్రకారం తాము ఇచ్చే తీర్పుమేరకే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని హైకోర్టు తేల్చి చెప్పింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం తెలిపినా, ఆ బిల్లును ఇంకా గవర్నర్ ఆమోదించలేదని స్పష్టం చేసింది. బిల్లు పెండింగ్‌లో ఉండగా, జీఓ ఎలా జారీ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ దశలో రిజర్వేషన్ల పెంపును ఆమోదించలేం.. అలాగని ఇప్పటికిప్పుడు ఎలాంటి నిలిపివేత ఆదేశాలు జారీ చేయలేమని చెప్పింది. ఇరువైపులా పూర్తి వాదనలు విని.. తుది ఉత్తర్వులు జారీ చేస్తామని పేర్కొంది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఆలోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినా పిటిషన్లు ముందే దాఖలు చేసినందును మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డితోపాటు మరొకరు హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజే సూచన మేరకు సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు మయూర్‌రెడ్డి, ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ.. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంచారు. ఇప్పటికే ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లున్నాయి. తాజా పెంపుతో మొత్తం రిజర్వేషన్లు 67కు చేరాయి. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధం. ఆర్టికల్ 200 ఉల్లంఘనే. మొత్తం వర్టికల్ రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కృష్ణమూర్తి, వికాశ్‌కిషన్ గవాయ్.. కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 28ఏ ప్రకారం కూడా పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దు. చట్ట సవరణ చేయకుండా జీఓతో రిజర్వేషన్ల పెంపు చెల్లదు. బీసీ రిజర్వేషన్లు 35 శాతానికి పెంచుతూ 2018లో జీఓ ఇచ్చినా.. ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది'అని పేర్కొన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ.. ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదు కదా అని ప్రశ్నించింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని మయూర్‌రెడ్డి చెప్పారు. రిజర్వేషన్ల పెంపుతో ఎస్సీలకు ఏం ఇబ్బందని.. మీ కోటా అలాగే ఉంటుందని కదా అని ధర్మాసనం అడిగింది. జనరల్ కోటాలో అవకాశం తగ్గుతుందని ప్రభాకర్ బదులిచ్చారు. ప్రధానంగా పిటిషన్లు వేసింది రిజర్వేషన్లతో ఇబ్బంది గురించి కాదని.. రాజ్యాంగ ఉల్లంఘనపైనని వెల్లడించారు.

# భయపెట్టిన మూసీ

## భారీ వర్షాలకు హైదరాబాద్‌లో పోటెత్తిన వరద

హైదరాబాద్ : హైదరాబాద్ నగరాన్ని మూసీ నది వణికించింది. దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా ఉగ్రరూపం దాల్చింది. పరీవాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వరద పోటెత్తటంతో శుక్రవారం సాయంత్రం నుంచి నది గట్టుదాటి ప్రవహించింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల గేట్లను ఒకేసారి ఎత్తడంతో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా వరద వచ్చి నగరంపై పడింది. దీంతో ఎన్నడూలేని విధంగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్)ను వరద ముంచెత్తిన విషయం తెలిసిందే. శనివారం కాస్త శాంతించినప్పటికీ వరద ఉధృతి కొనసాగింది. ఎంజీబీఎస్ బస్‌స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. మూసీ పరీవాహక ప్రాంతాలైన బాపూఘాట్ నుంచి మూసారాంబాగ్ బ్రిడ్జి వరకు అనేక లోతట్టు ప్రాంతాలు, రోడ్లు, కాలనీలు నీటమునిగాయి. మూసానగర్, శంకర్‌నగర్, మలక్‌పేట తదితర చోట్ల ఇళ్లలోకి వరద నీరు చేరటంతో దాదాపు 3,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి, ఎంజీబీఎస్ బస్‌స్టేషన్, మలక్‌పేటలోని పునరావాస కేంద్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి సందర్శించారు. వరద నీరు చేరటంతో చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ కాజ్‌వేలను మూసివేశారు. మూసారాంబాగ్ కాజ్‌వే పక్కనే నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జిని సైతం వరద నీరు తాకింది. నార్సింగి, హిమాయత్‌సాగర్ వద్ద సర్వీస్ రోడ్డును మూసివేశారు. మంచిరేవుల – నార్సింగి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పూరానా పూల్ బ్రిడ్జి వద్ద మూసీ ప్రమాదకర స్థాయికి చేరింది. శివాలయం నీటమునిగింది. ఆలయ పూజారి కుటుంబం గుడిలోనే చిక్కుకుపోవడంతో హైడ్రా సిబ్బంది క్రేన్‌రీ సాయంతో బయటికి తీసుకొచ్చారు. మూసీ వరద ఉధృతిపై అధికారులతో సీఎం రేవంత్ ఆరా తీశారు. ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ, విద్యుత్తు విభాగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

### కాస్త తగ్గిన వరద

మూసీ నదికి శనివారం సాయంత్రానికి వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. జంట జలాశయాల నుంచి మూసీలోకి వదులుతున్న వరద 36 వేల క్యూసెక్కుల నుంచి 15 వేల క్యూసెక్కులకు తగ్గింది. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 9,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా, 11 గేట్లు తొమ్మిది అడుగుల మేర ఎత్తి దిగువకు 9,284 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్‌కు ఎగువ నుంచి 7,000 క్యూసెక్కుల వరద వస్తుండగా, నాలుగు గేట్లు 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 6,420 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు



### రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్ష భీభత్సం

రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో శనివారం భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగాయి. వీర్‌శెట్టిపల్లి, సంగెంకలాన్, జీవన్గీ గ్రామాలను వరద చుట్టుముట్టింది. ఓగిపూర్ సమీపంలోని సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్తూ జుట్టూరు వాగులో చిక్కుకున్న ఇద్దరు లారీ డ్రైవర్లను ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి. కాగ్నా నది ఉధృతికి యాలాల మండలంలోని కోకట్ బ్రిడ్జి తెగిపోయింది. దీంతో తాండూరు, పరిగి, హైదరాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. విశ్వనాథ్‌పూర్ వాగు దాటే క్రమంలో కొందుర్గు మండలం వెంకిర్యాలకు చెందిన లింగమయ్య (42) కొట్టుకుపోయి మరణించాడు. కోట్‌పల్లి మండలం కొత్తపల్లికి చెందిన చింతకింది రవికుమార్ (35) కొత్తపల్లి చెరువు అలుగులో కొట్టుకుపోయిన చనిపోయాడు. బషీరాబాద్ మండలం జీవన్గీలోని కాగ్నా ఒడ్డున ఉన్న గోశాలను వరద ముంచెత్తటంతో గోవులను ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సంగారెడ్డి జిల్లాలో శనివారం కూడా భారీ వర్షాలు కురిశాయి. మనూరు మండలంలో 9.2 సెం.మీల వర్షపాతం రికార్డయింది. సదాశివపేట మండలం పెద్దాపూర్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు పంప్‌హౌజ్ పూర్తిగా నీట మునిగింది. దీంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో రహదారి కొట్టుకుపోవటంతో సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్, మోమిన్‌పేటల వైపు రాకపోకలు నిలిచిపోయాయి. మునిపల్లి మండలంలో పంటలు నీట మునిగాయి. పత్తి, సోయా పంటలు దెబ్బతిన్నాయి. జహీరాబాద్ ప్రాంతంలో కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొండాపూర్ మండలంలో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# స్వదేశీ 4జి నెట్‌వర్క్ వచ్చేసింది



కూడా ఉన్నాయి. ఈ టవర్లను దాదాపు రూ. 37,000 కోట్ల ఖర్చుతో పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. స్వదేశీ 4 జి నెట్ వర్క్ ప్రారంభంతో ,సొంతంగా టెలికాం పరికరాలను తయారుచేసే డెన్మార్క్, స్వీడన్ , దక్షిణకొరియా,చైనా,వంటి దేశాల సరసన భారతదేశం చేరింది. భారతదేశంలో తయారు చేసిన నెట్ వర్క్ క్లౌడ్ ఆధారితమైనది. భవిష్యత్ లో 4 జి నెట్‌వర్క్‌ను సులభంగా 5జి నెట్ వర్క్ కు అప్ గ్రేడ్ చేసే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు. ఈ ప్రారంబంతో ఒడిశా లోని 2,472 గ్రామాలతో పాటు, దేశం వివిధ ప్రాంతాల్లో 26,700 పైగా గ్రామాలకు 4 జి నెట్ వర్క్ అందుబాటులోకి వస్తుంది. కొత్తగా మరో 20 లక్షల చందా దారులకు సేవలు అందిస్తుందని బిఎస్ ఎన్ ఎల్ పేర్కొంది. ఈ టవర్లు అన్నీ సౌరశక్తితో పనిచేస్తాయి.

# 'స్థానిక' ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం

## పద్మశాలీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం, తుమ్మల

గన్‌ఫౌండ్రి (హైదరాబాద్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలుకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి జీవో 9ని మిడుదల చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం రవీంద్రభారతిలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రయిలో పురుడు పోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన జీవితం.. తెలంగాణ ఉద్యమం పరస్పరం పెనవేసుకున్నాయని కొనియాడారు. రిజర్వేషన్లను కాపాడుకోవాలని, అందుకోసం బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే పద్మశాలీలతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కీర్తించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని, బతుకమ్మ చీరల తయారీతో కార్మికులు నిలదొక్కుకునేలా, చేనేత రంగానికి అండగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కార్పొరేషన్ చైర్మన్లు ఈ అనిల్, మెట్టు సాయికుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు కామర్థపు మురళి, అవ్వారి భాస్కర్, జగన్నాథం, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. ఎల్లుండి(సోమవారం, సెప్టెంబర్ 29) నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనునున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది. కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు నిన్న (శుక్రవారం) రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు ఇవాళ షెడ్యూల్ విడుదలైంది.

# ప్లాన్‌తోనే ఎంజీబీఎస్‌ను ముంచేశారు: కేటీఆర్

కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించాడు. కొడంగల్ రేవంత్‌రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్‌రెడ్డి చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోతుంది. తెలంగాణకు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతిరెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డిలు రిబ్బన్ కట్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్లాన్ ప్రకారమే ఎంబీబీఎస్ బస్టాండ్‌ను ముంచాడు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15గేట్లు తెరిచారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంబీబీఎస్ బస్టాండ్ మునిగింది. కొడంగల్ నుంచే బీఆర్‌ఎస్ జైత్రయాత్ర మొదలవుతుంది" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# ఇక విదేశీ పర్యాటకులకు.. గమ్యస్థానం తెలంగాణ

ఆకర్షించే లక్ష్యాన్ని నిర్దేశించాను. దాన్ని కూడా సాధించే సత్తా తెలంగాణకు ఉంది. హైదరాబాద్‌లో చార్మినార్, గోల్కొండ కోటలాంటి చారిత్రక ప్రాంతాలున్నాయి. రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్‌లాంటి పులుల అభయారణ్యాలున్నాయి. రామప్ప, వేయిస్తంభాల దేవాలయాల్లాంటి ఆధ్యాత్మిక ప్రాంతాలున్నాయి. వెరసి ఇప్పుడు తెలంగాణ ఓ గొప్ప పర్యాటక గమ్యం కాబోతోంది. పాత నగరం ఓల్డ్ సిటీ కాదు, ఒరిజినల్ సిటీ. ఆ ఖ్యాతిని మళ్లీ పునరుద్ధరించబోతున్నాం.'అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

### వారికెందుకో బాధగా ఉంది: భట్టి విక్రమార్క

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విదేశీ పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో పర్యాటక రంగం పురోగమిస్తుండటంతో కొందరికి ఎందుకో బాధగా ఉంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొన్నారు. భాష, ప్రాంతం అన్న భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకుంటున్న తెలంగాణ, ఇప్పుడు విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే రీతిలో ముందుకు సాగబోతోందన్నారు. రెండు జీవనదుల మధ్య వెలిసిన ఈ దక్కన్ పీఠభూమి ఇప్పుడు ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ పర్యాటక రంగంలో కొత్త యుగం ప్రారంభమైందని పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప ర్యాటక రంగం అంటే కేవలం దర్శనీయ స్థలాలకే పరిమితం కాదని, రాష్ట్రాన్ని ఆర్థిక శక్తిగా, ఉపాధి కల్పనగా మార్చటాని కి దోహదం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, డీజీపీ జితేందర్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి, నిథిమ్ డైరెక్టర్ వెంకటరమణ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ ప్రియాంక తదితరు లు హాజరయ్యారు. అనంతరం 37సంస్థలతో పర్యాటక శాఖ పెట్టుబడికి సంబంధించిన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా పర్యాటక రంగానికి దోహదం చేసిన హొటళ్లు, రిసార్టులు, సోషల్ మీడియా, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీల్లో ఉత్తమ పురస్కారాలను అందజేశారు.

# జీవో నం.190లో స్థానికతపై ప్రభుత్వం స్పందించాలి

## 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నేతల విజ్ఞప్తి




సికింద్రాబాద్, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): జీవో 190 జీవోలో స్థానికతపై ప్రభుత్వం స్పందించాలని 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ విజయ్కుమార్, కార్యదర్శి ఐలయ్యలు కోరారు. జీవో నెంబర్ 317 ఉద్యోగ ఉపాధ్యాయ బాదితులకు తాత్కాలిక డెప్యూటేషన్లకై ఉపశమనం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోనెంబర్ 190ను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు జీవో 317 జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఛలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో వారిని ముందస్తుగా సెక్రటేరియేట్ సమీపంలో అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పిఎస్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 190లో స్థానికతపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని డిప్యూటేషన్ పై జివో 190లో స్థానికత లేదనే విషయం పైన స్పందించాలని కోరారు. ఈ జీవో ద్వారా తాత్కాలిక డిప్యుటేషన్లో కేవలం కొంతమందికి మాత్రమే అవకాశాన్ని కల్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అప్డేట్ చేయబడ్డ పండిట్ పిఇటిలకు ఈ జీవోవల్ల ఎలాంటి లబ్ది చేకూరడంలేదన్నారు. క్లియరెన్స్ వెకెన్సీలో మాత్రమే బాధితులకు అవకాశం కల్పిస్తామని చెప్పడంలో కొంతమందికి మాత్రమే లబ్ది చేకూరుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 317 బాధిత స్త్రీలు అందరికి న్యాయం జరిగేలా శాశ్వతంగా వారి సొంత జిల్లాజోన్లకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఈనెల 27న జీవో బాధితులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు మల్లేష్, రమేష్, సంజయ్, పృధ్వి శ్రీశైలం, సంపత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



దేవి నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో 6వ రోజు లలితా త్రిపుర సుందరి దేవి కుంకుమ అర్చన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి తోపాటు అర్చకులు గంట్లబొట్ల వెంకటరమణ శర్మ (కన్నయ్య)లు పాల్గొని అన్నదాన కార్యక్రమం చేశారు.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## కుత్బుల్లాపూర్‌లో కృష్ణ కుంజ్ గార్డెన్స్ అపార్ట్మెంట్ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్27(వాయిస్ టుడే): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ గ్రామం లో కృష్ణ కుంజ్ గార్డెన్స్ అపార్ట్మెంట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఆడపడుచులు అందంగా అలంకరించిన బతుకమ్మలను సిద్ధం చేసి సాంప్రదాయ పాటలతో చీర కట్టుకొని, పూల దండలు వేసుకొని సందడి చేశారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేస్తూ, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా వేడుకలు జ్వలిల్లాయి. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు, పెద్దలు, చిన్నవారు అందరూ పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.ఆడపడుచుల ఉత్సాహం, సాంప్రదాయ గీతాలు, పూల అందాలతో కృష్ణ కుంజ్ గార్డెన్స్ అపార్ట్మెంట్ మొత్తం పండుగ వాతావరణంలో తేలిపోయింది. చివరగా బతుకమ్మను నదిలో/సమీప చెరువులో నిమజ్జనం చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## సమిష్టిగా ఉండండి.. సమస్యలపై పోరాడండి

### – టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గడ్డం తదితరులు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం. అశోక్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోశాధికారి పర్వతాలు నంబి, సలహాదారు ఎస్. కిరణ్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్,యాకన్న లు పాల్గొన్నారు.



## కూన శ్రీశైలం గౌడ్ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఆహ్వానించిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద నియోజకవర్గం నాయకులు, ప్రజలు బతుకమ్మ,దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

### నేమూరి శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పుష్పగుచ్చం అందజేసి శాలువతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శంకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు మండలి దయాకర్, మోకా నాని , కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర , కాకుమాను లక్ష్మణరావు , గడ్డం కిషోర్ నాగరాజు , కలిగినీడి ప్రసాద్ ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీసీలకు అందని ద్రాక్షగా మారింది

### యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గౌరిగె నర్సింహా



సికింద్రాబాద్/బోడుప్పల్, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీసీలకు అందని ద్రాక్షగా మారిందని యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గౌరిగె నర్సింహా కురుమ అన్నారు. రెడ్డి జాగృతి బిసి రిజర్వేషన్ల పైన హైకోర్టు కి వెళ్లడంపై యునైటెడ్ పూలే ఫ్రంటు రాష్ట కో కన్వీనర్ గౌరిగె నర్సింహా కురుమ మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పై లంచ్ మోషన్ పిటిషన్ వేయడంపై ఆగ్రం వ్యక్తం చేశారు.రెడ్డి జాగృతి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఆర్గనైజేషన్ అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంబంధించిన వారే రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, ఆడుతున్న నాటకమేనని మండిపడ్డారు. ముందు నుంచి కల్వకుంట్ల కవిత గారు న్యాపారమయిన చిక్కులు రాకుండా చూడాలని చెప్తూనే ఉన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీలను పావుగా వాడుకుంటుందని అన్నారు.బీసీలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ జీవిత చరిత్ర అందరికి స్ఫూర్తిదాయకం: పద్మశాలి సంఘం నాయకులు

### అంబర్పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

అంబర్ పేట్: సెప్టెంబర్ 27బీ(వాయిస్ టూ డే) ప్రముఖ స్వాంతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర అందరికి స్ఫూర్తిదాయకమని అంబర్పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం నాయకులు పలువురు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తి, ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యలో శివం రోడ్డులోని సంఘం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది ఊపిరి ఉన్నంత వరకు కొట్లాడిన మహోన్నత వ్యక్తి బాపూజీ అన్నారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, సలహాదారుడు చిలువేరు యాదగిరి, కార్యదర్శులు గందమల్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వనం రమణ, సభ్యులు ఆవుల రాములు, నాగుల రాజేందర్, అంజాల విజయ్కుమార్, డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ దామోదర్, ఇడెం యాదగరి, సాయిని మూర్తి, బీఆర్ఎస్ నాయకుడు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన సేవలు మరువలేవి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన సేవలు మరువలేవని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు కలేక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్బంగా కలెక్టర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిసిల అభ్యన్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అందరు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.. మహాత్మగాంధీ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ముందుకు నడిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని అన్నారు సామాజిక న్యాయం, క్రమశిక్షణ , దీక్ష, ధృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అందరికి ఆదర్శనీయులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి సాహితీ, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు,కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాయల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్27(వాయిస్ టుడే) చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ ఏడవ రోజు హొరెత్తించారు.. ప్రకృతి నుంచి లభించిన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉయ్యాల లాగా ఊగుతూ బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు. అనంతరం నీటిలో వాటిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి. రమేష్ బాబు,ఎన్. వెంకట్ రెడ్డి,సిహెచ్.గోవిందరెడ్డి, కే. రామకృష్ణ, జై శంకర్ గౌడ్ మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు...



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీతను మర్యాదపూర్వక కలిసిన ముషీరాబాద్ శాసనసభ్యులు షేక్పేట్ ఇంచార్జ్ ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ, వల్లాల శ్రీనివాస్ యాదవ్, దిన్ దయాల్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు.



## శివధల్ యువసేన ప్రతినిధి కైత అరవి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో శివధల్ యువసేన ప్రతినిధి కైత అరవి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ సందర్శించారు. ఈ మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ చౌదరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో సమాజంలోని సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన

### సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన

కూకట్ పల్లి, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూకట్ పల్లి నియోజకవర్గం పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అందుబాటులోని వనరులను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక ప్రచార కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించి స్కీం కరప త్రాలను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం సూర్య ఘర్ ముఫ్తా బిజిలి యోజన, పీఎం కుసుమ్ యోజన, బయోగ్యాస్, సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీ ఆర్ఈడిసిఓ జిల్లా అధికారి పవన్ చందు, టీజీఎస్పీడీసీఎల్ కూకట్ పల్లి ఏఈ చైతన్య, టీజీఎస్పీడీసీఎల్ ఆల్విన్ కాలనీ ఏఈ పీర్య నాయక్ సూచించారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. దరఖాస్తుల కోసం %ఌఌ.జూఎంబతీఋస్త్రష్ఠుతీ.స్త్రశీఙ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఈడిసిఓ ఫీల్డ్ ఆఫీసర్ ఓంప్రకాష్, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది, కూకట్‌పల్లి నగర వాసులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రుల ను పురస్కరించుకునివిష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం ప్రతేక పూజలు

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్. వి. మహేందర్ కుమార్ పటేల్

హైదరాబాద్, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) హైదరాబాద్ నగరం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని బేగం బజార్ డివిజన్ దుర్గామాత నవరాత్రుల ను పురస్కరించుకుని విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మాత జాగరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్. వి. మహేందర్ కుమార్ పటేల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టంపు ,శివకుమార్ శర్మ, ఎస్.వెంకట్, వి.ప్రాపత్, భాస్కర్,అనూప్,ఎన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర ఆర్ సినిమాస్ పేరుతో పునఃప్రారంభం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : 1977లో నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఆధునికరణ పూర్తి చేసుకుని, ఆధునిక సౌకర్యాలతో నేడు కొత్త రూపంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఆధునిక సౌకర్యాలతో థియేటర్ ప్రేక్షకులకు అద్భుతమైన సినీ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి జైపాల్ శుభారంభం చేయగా, ప్రత్యేక అతిథిగా మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలో ప్రజలకు వినోదం, సాంస్కృతిక అభివృద్ధి కలగజేయడంలో థియేటర్ పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ గౌడ్, ప్రవీణ్ రాజ్ గోపాల్, కెపీఎం, మల్లేష్, లక్ష్మణ్, సన్నీ, శ్రీనివాస్, అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన సంగోష్ఠి

## పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు బహుకరణ



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : ప్రిన్సిపాల్స్ కొలోక్వియం-2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్య యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నాయకులు, ఆలోచనాపరులను గీతం ఒకచోటకు చేర్చింది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. రెండవ రోజు డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి తన స్వాగతపన్యాసంలో తొలి రోజు కార్యకలాపాల సారాంశాన్ని వివరించారు. రోజంతా విధాన ఆవిష్కరణ, సాంస్కృతికంగా సంబంధిత విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ-విద్యా సహకారం, సమ్మిళిత పాఠశాల విద్య, వ్యవస్థాపకత, శ్రేయస్సు, స్థిరత్వం వంటి విభిన్న అంశాలపై లోతైన అవగాహన ఏర్పరిచేలా చర్చలు జరిగాయి.

మగధ చక్రవర్తి చంద్రగుప్త మౌర్య ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఉపాధ్యాయుల పరివర్తన శక్తిని ప్రముఖ విద్యావేత్త అశోక్ పాండే కొనియాడారు. ప్రతి విద్యార్థిలోని దైవిక సామర్థ్యాన్ని గుర్తించాలని కోరారు. విద్యావేత్తలకు నిరంతరం నైపుణ్యం పెంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ సిన్హా నొక్కి చెప్పారు. పరిశ్రమ ధోరణులు, సహజ బలాలతో విద్యార్థుల ఆసక్తులను సమలేఖనం చేయడం అనే మూడు కోణాల విధానాన్ని వివరించారు. విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, డిజిటల్ అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని సిన్హా పిలుపునిచ్చారు. విద్యా నిపుణులు ఐదు ముఖ్యమైన లక్షణాలైన విశ్వాసం, నిబద్ధత, కరుణ, మర్యాద, సృజనాత్మకతలతో పాటు ఎల్లప్పుడు చెరగని చిరునవ్వు చెరగని మోముతో ఉండాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్ సూచించారు. సరైన సమయంలో సరైన ఆలోచనను కలిగి ఉండే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎల్లప్పుడూ ఎవరిపై వారు, దేవునిపై, ప్రకృతిపై విశ్వాసం కలిగి ఉండాలని, అలాంటి నమ్మకం ఎల్లప్పుడూ వారికి అనుకూలంగా పనిచేస్తుందని చెప్పారు.

భారత్ ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకుడు-ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవ కృష్ణ, ఫార్మా నిపుణుడు ఎస్.ఆర్. పార్థసారథి, యునిసెఫ్ విద్యా నిపుణుడు శేషగిరిరావు, టి-హబ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్, ఇంగ్లాండులోని సెయింట్ మైఖేల్ అబ్బే స్కూల్ వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయుడు రాబ్ ఫోర్డ్, WWF రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా తంపాల్ తదితరులు ఆయా అంశాలపై తమ అనుభవం, అవగాహనలను పంచుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా కూడా ప్రసంగించారు.

'పాఠశాల నుంచి శ్రామికశక్తి వరకు: సంస్థలు, విద్యావేత్తల నుంచి ఏమి ఆవిస్తారు' అనే అంశంపై ప్యానెల్ చర్చను ఏర్పాటు చేశారు. ఇందులో మోనింట్రా హెల్త్ కేర్ సహ వ్యవస్థాపకురాలు అపర్ణ, అభయ స్కూల్ ప్రిన్సిపాల్ అమిత్ ఖాన్, శిక్షార్థ ట్రస్టు పరిశోధనా-అభివృద్ధి విభాగాధిపతి పవన్ దేశ్ ముఖ్, తెలుగు సినీ పరిశ్రమ డైరెక్టర్ నంద కిషోర్ పాల్గొని, తమ అభిప్రాయాలను వెల్లడించగా, ఈ చర్చను టీసీఎస్ హైదరాబాద్ ప్రాంతీయ అధినేత (ఆర్ఎంజీ) అన్షికా సింగ్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు గుర్తుగా, ఇందులో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.



## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అంగన్వాడి టీచర్లు, ఆయాలకు ఏకరూప చీరల పంపిణీ

పటాన్చెరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీల సేవలు ప్రశంసనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 170 అంగన్వాడి సెంటర్లలో విధులు నిర్వర్తిస్తున్న 170 మంది టీచర్లు, 170 మంది ఆయాలకు రెండు జతల చొప్పున చీరలను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోషకాహార లోపంతో ఎదుగుదలలేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు, మాత శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. అక్టోబర్ 10 వరకు జరగనున్న పోషకాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐసిడిఎస్ సిడిపిఓ జయరాం నాయక్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పటాన్చెరులో బాపూజీకి ఘన నివాళి

పటాన్చెరు : తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ, మలి దశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, వెంకటేష్, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద సమస్యకు శాశ్వత పరిష్కారం..

### ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..


### ఇప్పటికే కాలనీ వాసులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..

### ప్రజాసమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేతో కలసి పనిచేస్తూ త్వరలో ముంపు సమస్య పరిష్కారానికి కృషి : నీలం మధు ముదిరాజ్..

### చిట్కుల్‌లో ముంపు కాలనీల పరిశీలన..



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వరదనీటితో ముంపుకు గురవుతున్న పలు కాలనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం చిట్కుల్ లోని ముంపు కాలనీలలో పర్యటించి ముంపు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గత మూడేండ్లుగా వరద ముంపు కు గురవుతూ వర్ష కాలం వస్తుందంటే తీవ్ర భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాలనీవాసుల సమస్య విన్న నీలం మధు త్వరలో యుద్ధ ప్రతిపాదికన సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికె పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముంపు కాలనీలలో పర్యటించి వరదనీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వరదనీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇప్పటికే కాలువ పనులకు సంబంధించిన అంచనా పూర్తయిందని త్వరలోనే పనులు మొదలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తుందని, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో కలిసి ఈ కాలనీల వరద సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు, ప్రజా సమస్యలకు సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్వరాష్ట్రం కోసం పరితపించిన మహావ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ : నీలం మధు ముదిరాజ్

### చిట్కుల్ లో ఘనంగా కొండా జయంతి వేడుకలు..

### లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన నీలం..

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు..

## నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో 2025 బిగ్గెస్ట్ ఇండోర్ దాండియా నైట్స్

నాచారం (వాయిస్ టుడే):నవరాత్రి దాండియా మహోత్సవ్ ను పురస్కరించుకొని నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్ లో 2025 బిగ్గెస్ట్ ఇండోర్ దాండియా నైట్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాండియా మహోత్సవ్ లో భాగంగా యువత, పిల్లలు, కుటుంబ సభ్యులు దాండియా నృత్యాలతో ఉత్సాహంగా సందడి చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 27న ప్రారంభమైన దాండియా మహోత్సవ కార్యక్రమాలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభము. 29వ ముగుస్తాయని, ఆసక్తి ఉన్నవారు సాయంత్రం ఏడు గంటలకు ఏఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించే దాండియా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని కోరారు.











# వేములవాడలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

## - అంబరాన్నంటిన సంబరాలు

వేములవాడ, సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. తెలంగాణ జిల్లాలోనే వేములవాడకు ఎక్కడలేని ప్రత్యేకత వేములవాడలోనే ఉన్నది వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగను ఏడు రోజులకు నిమజ్జనం చేయడం ఇక్కడ ప్రత్యేకత, సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు, పిల్లలు, బతుకమ్మ ఆట పాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిచే విధంగా బతుకమ్మ వేడుకలు వేములవాడలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ఏడు రోజులపాటు ఎంగిలిపూల బతుకమ్మ పండగ సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఏడు రోజుల పాటు సాగిన బతుకమ్మ వేడుకలు వేములవాడలో వాడవాడలో అంబరాన్ని అన్నటిన సంబరాలతో బతుకమ్మ వేడుకలతో సందడిగా మారింది. రంగురంగుల దుస్తులు ధరించిన మహిళలు, చిన్నారులు, యువతీలు బతుకమ్మలతో ప్రధాన కూడలీల వద్దకు చేరుకొని పాటలు పాడుతూ కోలాటాలు ఆటలు ఆడారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ పండుగ వాతవరణం ఏర్పడింది. సాయంకాల సమయంలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడి బతుకమ్మలను వేములవాడ బతుకమ్మ తిప్పే వద్ద నిమజ్జనం చేశారు. పసుపు, కుంకుమలు, వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఫలహారాలతో గౌరమ్మకు నైవేద్యం సమర్పించారు. దీంతో ఏడు రోజుల పాటు వేములవాడలో రాజన్న ఆలయంలో కోలాటాలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ కార్యాలయం నుండి బతుకమ్మ తెప్ప వరకు నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో పాల్గొని, బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. గతంలో పట్టణంలో 700 లైట్లను ఏర్పాటు చేస్తే, ఈసారి 900 పైచిలుకు లైట్లతో వేములవాడ మరింత వెలుగుల మేళవింపుతో మెరిసింది. ఏడు రోజులు పాటు జరగడం వేములవాడ బతుకమ్మ ప్రత్యేకతగా నిలుస్తుంది. ఇక్కడికి వచ్చిన కొడళ్ళు, పుట్టింటి ఆడబిడ్డలు తమ పూర్వీకుల ఇళ్లలో పండుగ జరుపుకుంటూ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మను ఆరాధించారు. ప్రకృతి ఆరాధనకు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగలో ప్రజలు బతుకమ్మ పాటలతో కష్టసుఖాలను, ప్రేమా ఆప్యాయతలను పంచుకున్నారు. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



సద్దుల బతుకమ్మ వేడుకలు పాల్గొన్న విమలక్క, పద్మ దేవేందర్, గొంగడి సునీత

## రాష్ట్ర టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025లో భువనగిరి హెూటల్ వివేరాకు "ఉత్తమ వే సైడ్ అమినిటీస్" అవార్డు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 కార్యక్రమం నేడు హైదరాబాద్ శిల్పరామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా, భువనగిరి హెూటల్ వివేరాకు "ఉత్తమ వే సైడ్ అమినిటీస్" అవార్డు లభించింది. పర్యాటకులకు ఆధునిక సదుపాయాలు అందించడం ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేయబడింది. ఈ అవార్డును పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రదానం చేశారు. అలాగే, పర్యాటక %ఽ% పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, %ఞూ%, రాష్ట్ర డీజీపీ జితేందర్, %ఞూ% పాల్గొని పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. హెూటల్ వివేరా తరఫున, చైర్మన్ ఎస్. వెంకట్ రెడ్డి,ఎస్. రాఘవేందర్ రెడ్డి అవార్డును స్వీకరించారు. ఈ అవార్డు తెలంగాణ పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక అనుభవం మెరుగుదలలో హెూటల్ వివేరా చేసిన కృషికి గర్వకారణమని భావించబడుతుందన్నారు.

## సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడంతో నిరుద్యోగ యువతీ, యువకులు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు మెండు

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి):- వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 2400 కోట్ల రూపాయల వ్యయంతో 65 ఏటిసి కేంద్రాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం భువనగిరిలో ఏ టి సి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని, భువనగిరి ఏ టి సి ని సుమారు 42.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని, దానిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే, ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు." మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉందని, అందువల్ల రెండుసంవత్సరాలు బాగా కష్టపడి చదువుకుంటే 40 సంవత్సరాలు సుఖపడతారు" అని ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం యువతకు తెలిపారు. భువనగిరి జిల్లా కలెక్టర్ %వీ%.హనుమంత రావు మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏ టి సి ప్రిన్సిపల్ కెపి జయ ట్రైనింగ్ ఆఫీసర్ జివిస్ రామానంద,జిల్లా లైబ్రరీ చైర్మన్ ఆ వైస్ చిస్తి ,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ భావని ఐటిఐ స్టాప్, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .



## బంగియ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శారదీయ దుర్గా పూజోత్సవం

నాచారం (వాయిస్ టుడే): నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్లాపూర్ లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో బంగియ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శారదీయ దుర్గా పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగియ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేటి నుంచి అక్టోబర్ 2 వరకు దుర్గాపూజోత్స వ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 1న దాండియా కార్యక్రమం ఉంటుందని, 2 న దుర్గా పూజ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ అక్టోబర్ 2 న జరిగే దుర్గా పూజ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పూజలో పాల్గొని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్,ఎన్.సి.ఎల్ కాలనీ(కొంపల్లి),మహా నగర్,వెంకటేశ్వర నగర్ మరియు బ్యాంక్ కాలనీ లలో శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 6వ రోజున కాత్యాయిని దేవి అమ్మవారి పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



## దుర్గామాత నవరాత్రుల ను పురస్కరించుకునివిష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం ప్రతేక పూజలు

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్. వి. మహేందర్ కుమార్ పటేల్



హైదరాబాద్, సెప్టెంబర్ 27(వాయిస్ టుడే) హైదరాబాద్ నగరం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని బేగం బజార్ డివిజన్ దుర్గామాత నవరాత్రుల ను పురస్కరించుకుని విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మాత జాగరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గోషామహల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్. వి. మహేందర్ కుమార్ పటేల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టంపు ,శివకుమార్ శర్మ, ఎస్.వెంకట్, వి.ప్రాపత్, భాస్కర్,అనూప్,ఎన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో త్రిబుల్ ఆర్.. అలైన్మెంట్ మార్చాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు,కార్యకర్తల దృశ్యం.

- వాయిస్ టుడే ప్రతినిధి, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 28 సెప్టెంబరు 2025

## ఎస్సారెస్పీ కాలువలో పడి వ్యక్తి మృతి



దంతాలపల్లి సెప్టెంబర్ 27(వాయిస్ టుడే): దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల కేంద్రానికి చెందిన దూరు కృష్ణయ్య (45) అనే వ్యక్తి తనకు ఉండబడిన మేకలను మేపుట కొరకై మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువ పై మేపుతూ ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాలువల పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ విషయంపై మృతుడి కుమారుడు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



తొర్రూరు, సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో శనివారం శ్రీ మార్కండేయ చేనేత యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు కందకట్ల సోమశేఖర్, వనం మోహన్, కూరపాటి జగన్ లు పూలమాలలు సమర్పించారు. అధ్యక్షులు ఆడెపు స్వామి, ప్రధాన కార్యదర్శి పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారి దుస్సా శ్రీనినివాస్ మాట్లాడుతూ బాపూజీ సేవలు చిరస్మనీయం అని,ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం మంత్రి పదవి ని కూడా తృణపాయంగా వదిలేసిన మహోన్నోతమైన వ్యక్తి అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా ముందుకు తీసుకెల్లాలని వారు అన్నారు.కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు కస్తూరి పూలెందర్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టపన కమిటి కన్వీనర్ గడ్డం ఈశ్వర్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు,కూరపాటి సోమయ్య, నర్సయ్య,ఎనగందుల సంతోష్, ఉమేష్, హరిప్రసాద్,ఎన్నం వెంకట్,విక్రమ్, పూర్ణ,ప్రసాద్,యాకన్న,సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల నుంచి దివ్యాంగులను మినహాయించాలి

**బిసిటియూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల**

**రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి..**



వాయిస్ టుడే, కాజీపేట: స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి దివ్యాంగులకు, త్వరలో ఉద్యోగ విరమణ పొందుతున్న వారికి మరియు వివిధ ఆపరేషన్ ల అనంతరం అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి మినహాయింపులను ఇవ్వాలని బీసీ టీచర్స్ యూనియన్ (బిసిటియూ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి కోరారు. శనివారం కాజీపేట ఫాతిమానగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల విధులను నిర్వర్తించాలని జారీ చేసిన ఉత్తర్వులతో చాలామంది దివ్యాంగులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈనెల 26వ తేదీన శుక్రవారం నిర్వహించిన శిక్షణకు హాజరైన దివ్యాంగులు, రిటైర్మెంట్ కానున్నవారు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తమను ఎన్నికల విధులనుంచి మినహాయించాలని కోరుతూ వినతిపత్రంలను సమర్పించారని తెలిపారు. ఈ మేరకు శనివారం కూడా అదే విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులకు విన్నపాలు చేశారని చెప్పారు. ప్రభుత్వ జీవో ల ఆధారంగా ఎన్నికల విధుల నుండి దివ్యాంగులను, త్వరలో రిటైర్మెంట్ కానున్న వారిని మినహాయించేలా చర్యలు తీసుకోవాలని సాంబమూర్తి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆరు నెలల ముందు ఉద్యోగ విరమణ పొందే వారికి ఎన్నికల విధుల నుంచి మినహాయించాలనే ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని, అధికారులకు పంపించిన సివిల్ లిస్టులలో రిమార్కులలో రిటైర్మెంట్ కానున్నారని పేర్కొన్న కూడా ఎన్నికల విధులను కేటాయించడం సరికాదన్నారు. అటు దివ్యాంగులకు.. ఇటు ఉద్యోగ విరమణ పొందనున్న వారికి.. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపులు ఇచ్చి వారి ఇబ్బందులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

తొర్రూరు, సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో నితిన్ ఫౌండేషన్ లో శనివారం వంద మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ పై పుస్తకాల పంపిణీ, ముడుపు రవీందర్ రెడ్డి కుమారుడు, కుమార్తె బాబు రెడ్డి,మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా బియ్యం, నిత్యవసర సరుకులను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను గుర్తించి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూల్ గ్యాట్ డాక్టర్ కిరణ్ కుమార్,ఆర్ సి దామెర సరేష్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,లయన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయంలో మహా చండీహోమం



తొర్రూరు, సెప్టెంబర్ 27 వాయిస్ టుడే: తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమ్మాపురం రోడ్డులో ఉన్న ఉన్న శ్రీ భద్రకాళి దేవాలయంలో శనివారం 6వ రోజు చతుర్దశిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా వేద పండితులైన వరంగల్ భద్రకాళి ఆలయ అర్చకులు అన్నావజల గోపి శర్మ హాజరై తొర్రూరు భద్రకాళి ఆలయంలో మహా చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వెన్నప్ప సంతోష్ శర్మ ఆధ్వర్యంలో శనివారం హోమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెరుగు మల్లేశం గౌడ్, వెలుగు మురళి,సంతోష్,రఘు, మహేష్, నవీన్, ఉమా, సౌజన్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నా

**డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



తొర్రూరు, సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం 9వ రోజు డబల్ బెడ్ రూమ్ ల సాధన కోసం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెద్రూంల లబ్ధిదారులతో మహాధర్న జరిగింది. అనంతరం కార్యాలయం ఏవో కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం వారు స్పందించి మీరు ఇచ్చిన డిమాండ్లను కలెక్టర్ కు పంపిస్తామని పరిష్కారం అయ్యేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాల అయినప్పటికీ కూడా పాత ప్రభుత్వ పద్ధతుల్లోనే పోతా ఉంది తప్ప, కొత్తగా ఈ ప్రభుత్వంలో పేదలకు వచ్చింది ఏమీ లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులకు భూ పోరాటాలు , నిర్బంధాలు కొత్తేమి కాదని, రాష్ట్రంలో చాలా జిల్లా కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను పోరాటం చేసి పేదలకు సాధించి పంచిన ఘనత సిపిఎం పార్టీదని వారు ఈసందర్భంగా గుర్తుకు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం పేదలందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు అన్నారు. తొర్రూర్ లో ఇండ్లు కట్టి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వానికి అధికారులకు పంచాలని సోయి లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తొర్రూరులో పేదలు చేసే పోరా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేదలకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్ రూములు పంచకుండా పాత పద్ధతులను పోతే గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని పేదల ఆగ్ర ఆవేశాలకు లోనుకావాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా వివరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ లోని పంచాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య , అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడ్డల సాయిలు పాల్గొన్నారు.



## దవాఖానలో బతుకమ్మ సంబరాలు....

దంతాలపల్లి సెప్టెంబర్27(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య అధికారి డా?? కవిత సమక్షంలో శనివారం రోజున వైద్య బృందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డా??కవిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రీయ పండుగగా జరుపుకుంటున్న తెలంగాణ ఆడపడుచుల అపురూప ఆత్మీయ పండుగ బతుకమ్మ ను వైద్య శాల లో వైద్య బృందంతో సబురంగా ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుల నిర్మూలన ప్రజా చైతన్య వారోత్సవాలను జయప్రదం చేయండి

**-సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి**

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 27: ప్రపంచ దేశాలలో ఎక్కడా లేనివిధంగా భారతదేశ ప్రజలను పట్టిపీడిస్తున్న కులాన్ని నిర్మూలించే చైతన్యం పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని శనివారం నాడు ఖిలా వరంగల్ మండల కేంద్రంలో అయన విడుదల చేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనుధర్మాన్ని ఆచరించడానికి దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయటానికి అంతర్గత కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా ఆధిపత్య భావజాలాన్ని అన్ని రంగాలలో ప్రజలపై రుద్దడం కోసం రంగం సిద్ధం చేసిందని అన్నారు. వృత్తుల ఆధారంగా ఉనికి లోకి వచ్చిన కులాలను మనుధర్మం శాశ్వతం చేస్తూ నేడు దాని కొనసాగింపుగా ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వాలు భారత రాజ్యాంగ రద్దుకు పోనుకుంటున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్లను హక్కులను రద్దు చేస్తూ మను ధర్మ శాస్త్రాన్ని ఆచరించడానికి ముందుకొస్తున్న బిజెపి హిందుత్వ ముసుగును ప్రజల అర్థం చేసుకోవాలని అన్నారు. జీఎస్టీ తగ్గింపు పేరుతో మెజారిటీ హిందూ ప్రజలను 8 లక్షల కోట్ల రూపాయలు దోచుకుని నేడు తగ్గించాము పండుగ చేసుకోండి అని కూని రాగాలు తీయటం ప్రజా వ్యతిరేకమని అన్నారు. ప్రజలలో విస్తృతంగా కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించడానికి సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామని చిర్ర సూరి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదంపాణి, సాబిరి కాని మోహన్, సాగర్, వెంకన్న, సతీష్, కర్ణాకర్, రాజయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు...

## రెవెన్యూ కాలనీలో ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం..



హన్మకొండ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 27 : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, జూలై వాడ బస్తీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రెవెన్యూ కాలనీ రామాలయంలో విజయ దశమి ఉత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ విశ్రాంత అధికారి తక్కల్లపల్లి సోమేశ్వరరావు, ప్రధాన వక్తగా హిందూ జాగరణ మంచ్ అఖిల భారత సహ సంఘటన మంత్రి దేవేందర్ లు పాల్గొన్నారు.

ప్రధాన వక్త దేవేందర్ జీ మాట్లాడుతూ సంఘటిత శక్తికి ప్రతీక విజయదశమి అన్నారు. ధర్మ మార్గంలో నడుస్తున్న వారిని స%శీ% హరిస్తున్న రాక్షస శక్తిని అంతమొందించిన రోజే విజయ దశమి అన్నారు.ఆత్మవిస్మృతి చెందిన హిందూ సమాజాన్ని, అసంఘటితమైన హిందూ సమాజాన్ని సంఘటితం చేయడానికి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ ను స్తాపించారన్నారు.ఈరోజు ప్రపంచంలోనే సంఘం ఒక వటవృక్షంలా ఎదిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదన్నారు. శాఖ అనే కార్య పద్ధతి ద్వారా ఆర్.ఎస్.ఎస్ గ్రామ, గ్రామాన, పట్టణాలలో, నగరాలలో,గిరిజన ప్రాంతాలలో అంతటా వ్యాపించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ సహ సంఘచాలక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భవాని నగర్ సంఘ్ చాలక్ డాక్టర్ కొదాటి సుధాకర్ రావు,స్వయంసేవకులు, మహిళలు పాల్గొన్నారు.

## జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 27: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లా లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి**




హనుమకొండ, వాయిస టుడే: స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కేసీఆర్, జయశంకర్ లతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వినయ్ భాస్కర్ కొనియాడారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధి గా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు చందర్, రాజు, మనోజ్, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ మేకల బాబు, సీనియర్ నాయకులు నయీమోద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, కమురున్నిసా బేగం, దూలం వెంకన్న, బుద్దె వెంకన్న, శ్రీధర్, సర్దార్, జే.కే, చాగంటి రమేష్, రఘు, మహేందర్, పావని, జ్యోతి, మౌనిక, దివ్య, సారిక, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, వీర స్వామి, ఆర్.కే నరేంద్ర, రాజ్ కుమార్ పాల్గొన్నారు.





# పశ్చిమ అభివృద్ధిలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది

**ఎమ్మెల్యే నాయిని చేతుల మీదుగా ATC ప్రారంభం**

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ రావడం హర్షణీయం**

**వరంగల్ నగరానికి 3 ATC కేంద్రాలు రూ.22 కోట్లతో ఏర్పాటు**

**ITI కళాశాల అభివృద్ధికి ? ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: సాంకేతికత పరమైన వృత్తి నైపుణ్యం జీవన ప్రమాణాలకు చాలా కీలకం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్యా నైపుణ్యత అభివృద్ధి అవసరమమని రాష్ట్ర వ్యాప్తంగా 65 %ూజ% సెంటర్ లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ మేరకు వరంగల్ నగరంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (%ూజ%)లను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్య, శాసన మండలి సభ్యుడు బస్వరాజు సారయ్య లతో కలిసి ప్రారంభించారు. సుమారు 22 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ %ూజ% సెంటర్ ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ విద్యను అందించేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. %ూజ% కేంద్రాల ఏర్పాటు ద్వారా మన యువతకు అత్యాధునిక శిక్షణ అందడం తో పాటు, వారి కెరీర్‌కు దిశానిర్దేశం జరగనుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టాటా గ్రూప్స్ తో కలిసి ప్రభుత్వం చేపట్టిన ఈ భారీ స్కిల్ డెవలప్‌మెంట్ యజ్ఞంలో భాగంగా, మన నియోజకవర్గం ప్రాధాన్యతను సాధించడమనేది గర్వకారణమన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి 22 కోట్లతో ఏర్పాటు చేయనున్న మూడు కేంద్రాల్లో విద్యార్థులకు ఇండస్ట్రీకి అనుగుణమైన శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్, వెల్డింగ్, %జచీజ%, రోబోటిక్స్, డిజిటల్ స్కిల్స్ లాంటి విభాగాలలో ప్రాక్టికల్ మరియు థియరీ శిక్షణ లభించనుందన్నారు. టాటా గ్రూప్స్ మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలతో చేతులు కలిపి యువతకు నైపుణ్యాలు అందించేందుకు ముందుకు రావడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ ప్రారంభమైందన్నారు. ఇదే కార్యక్రమాన్ని ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభించడం విశేషమన్నారు. మన పిల్లలు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇక్కడే ఉన్నతమైన శిక్షణతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే స్థితికి రావడం ఎంతో సంతృప్తికరంగా ఉంది. ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నదని.. అందులో భాగంగా ప్రతీ నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ములుగు రోడ్డు ఐటిఐ కళాశాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేగా తప్పకుండా అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన్నేపల్లి వేదికగా వర్చువల్ విధానంలో ప్రారంభించిన %ూజ% సెంటర్ ప్రారంభోత్సవ సందేశాన్ని ఎమ్మెల్యే నాయిని తదితరులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలీ, డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు కమల్, శివ కుమార్, రోహిత్ సింగ్, సదానందం, సమద్, క్రాంతి, మహేష్, పవన్, అశోక్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ ఎస్ ఐగా భాధ్యతలు స్వీకరించిన చల్లా వెంకట్రాజం



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గా ఎస్ ఐ వెంకట్రాజం భాధ్యతలు స్వీకరించారు.గతం లో రూరల్ ఎస్ ఐ గా వున్న అంజయ్య స్థానం లో వెంకట్రాజం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ వేములవాడ రూరల్ మండల ప్రజలు శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని, రౌడీ షీటర్ లు, గ్రామాలలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వ్యక్తుల పై ప్రత్యేక ద్రుష్టి పెట్టటం జరుగుతుంది అని ఎవరైనా చట్ట పరిది దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని అనవసరం గా కేసులు చేసుకొని ఇబ్బంది పడొద్దు అని ప్రజల కోసమే పోలీస్ వుంది అని గ్రహించి ప్రజలు శాంతి భద్రతల కు సహకరించాలి అని సూచించారు.


## బీసీ రిజర్వేషన్ ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో విడుదల చేయడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీవో జారీ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం సమితి స్థానం కల్పించాలన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి, రావినూతల ఇందిరా, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, గ్రామ యూత్ అధ్యక్షులు చేకూరి అశోక్ గౌడ్, కొట్టు శేఖర్ వార్డు అధ్యక్షులు హనీఫ్, శెట్టి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, కంచర్లకుంట్ల లలిత, కంబాల సీతమ్మ, వినోద్, శాసనాల నాగ శ్రీనివాసరావు, భీమిశెట్టి రవికుమార్

## హుజూర్ నగర్ వాసికి డాక్టరేట్



హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈనెల 12వ తేదీన డాక్టరేట్ ప్రకటించి ఈరోజు అనగా ఈనెల 27వ తేదీన ప్రెస్ నోట్ ను విడుదల చేసింది.ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేష్ పర్యవేక్షణలో " సామాజిక తెలంగాణ: పీపుల్స్ ఆస్పిరేషన్స్, పొలిటికల్ పాజిబిలిటీస్ అండ్ హింద్రాన్సెస్ -ఏ సోషియోలాజికల్ స్టడీ ఆఫ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ "అనే అంశంలో పరిశోధన చేసి పీహెచ్డీ పూర్తిచేసినందుకు గాను ఈ డాక్టరేట్ వరించింది. ఈ ఘనత సాధించినందుకు గాను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మరియు పలు రాజకీయ పార్టీల నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ను అభినందించారు.



## సత్వర వ్యాధి నిర్ధారణయే క్షయ వ్యాధి నివారణకు అసలైన చికిత్స: డాక్టర్ జాహ్నవి

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే) : సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభిస్తే నివారణకు మార్గం అవుతుందని మందమర్రి ఏరియా ప్రభుత్వ వైద్యాధికారి జాహ్నవి అన్నారు. ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ తిలక్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో క్షయవ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి.రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడా పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి నెల 1000 రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి త్వరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అని అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకునమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్రే అవసరం ఉన్నవారికి మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో క్షయవ్యాధి నివారణకు ఎక్కడ క్యాంపు నిర్వహించిన మున్సిపల్ నుంచి సహాయ,సహకారాలు అందిస్తామని కమిషనర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్ ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూపర్వైజర్ సురేఖ, టీబీ సూపర్వైజర్ కుమార్, ఏఎన్ఎం పుష్పలత ,రాజేశ్వరి, పద్మ,భారతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళతో పేదల కళ్ళలో ఆనందం

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన చేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 27: సుజాతనగర్ లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు తెలిపారు. సింగభూపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మంచినీళ్ల జెన్ని ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయి అన్నారు. కావాలనే కొందరు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాద్ధాంతాలు చేస్తున్నారని అలాంటి వారు తమ పద్దతి మార్చుకోవాలన్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకొని నాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ హయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిని చూడాలన్నారు. ఎంపి రామసహాయం, ఎంపి రేణుక చౌదరి కూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేయించిన విషయాన్ని పునరుద్ఘాటించారు. గత పది ఏళ్లలో అర్హులకు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, సింగభూపాలం నాయకులు బైరు సాంబయ్య, పొదిల శ్రీను, చెవుల శ్రీను, కిన్నెర వెంకన్న, బూర్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జీతాలు రాక పండుగ పూట రోడ్డెక్కిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గత 3 మాసాలుగా జీతాలు రావడం లేదని. పండుగ పూట చేతిలో రూపాయి లేక దీనవస్థ లో ఉన్నామని తెలిపారు. ముస్తాబాద్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు. మండల కేంద్రంలో సమ్మె చేశారు. కార్మికులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. కార్మికుల జీతాల కొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకవస్తామని, తెలిపారు. కార్మికులకు పార్టీ పక్షాన ఎప్పుడూ అండగా ఉంటామని, పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తెలిపారు.



## మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే) : క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జి.రాజు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ కె. సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తంగళ్ళపల్లిలో ATC సెంటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం మండే పెల్లి గ్రామంలో ITI కాలేజీలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ATC) ప్రారంభించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ వ్యాప్తంగా 65 ATC సెంటర్లను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు, ఆధునిక నైపుణ్యం, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శీను అన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గోనె ఎల్లప్ప, మండల అధ్యక్షుడు టోనీ ప్రవీణ్, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 27 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్ పూల దండలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే బడుగు బలహీన వర్గాలకు అనేక సేవలు అందించారు. అని అన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, ఆడెపు రవీందర్, సుర దేవరాజు, గోలి రమణ, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

**బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్. కొండ లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం దురాగతాను ఎదురించిన ధీరుడు, తెలంగాణ విముక్తి కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించిన త్యాగధనుడు, స్వాతంత్ర్యోద్యమ కారుడు మనందరి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్,పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు. కొండ నరేష్,మెరుగు శ్రీనివాస్, పట్టణ అధికార ప్రతినిధి మోర రవి, రచ్చ రాహుల్, వంగ దేవేందర్ రెడ్డి, రాయిని ప్రతాప్, దాసరి వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ఈనెల 29, 30న సింగరేణి సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 28: భారత ప్రభుత్వ గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ %ద% జల శక్తి మంత్రిత్వ శాఖ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మన ఛైర్మన్ %ద% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, సూచనల మేరకు సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగముగా "సఫాయి సురక్ష శివిర్స్" అనే నినాధం తో సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు అన్ని ఏరియా ఆసుపత్రులలో వివిధ తేదీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా లలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ఈ నెల అనగా 29.09.2025 30.09.2025 తేదీలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కావున కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్య పరీక్షలకు వచ్చే వారు ఆయా తేదీలలో రక్త పరీక్షల కొరకు ఉదయం 8 .00 గంటల లోపు రావాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.



## మహా కుంకుమ పూజ మరియు అన్న ప్రసాద వితరణ

రాయికల్:(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని శ్రీ గుడి కోట ఆలయ కమిటీ మరియు చండి పరివార్ సంయుక్త కార్యనిర్వహణలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు మునుగోటి సాయి సుధీర్ శర్మ, మంగోలి సతీష్ శర్మల ఆధ్వర్యంలో సుమారు 500 మంది మాతలచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన సుమారు 4000 మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుడికోట ఆలయ కమిటీ సభ్యులు మరియు చండి పరివార్ సభ్యులు దీక్ష పరులు, మాతలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శనివారం రోజున అమ్మవారి సన్నిధిలో వేద పండితులు మరిగంటి రామకృష్ణ ఆచార్యుల వైదిక నిర్వహణలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం కి చెందిన ఉత్సవ మూర్తులకు యాదాద్రి,వేములవాడ దేవస్థానములకు చెందిన వేద పండితుల చే కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న తహసీల్దార్ నాగార్జున



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి అమ్మవారిని తహసీల్దార్ నాగార్జున, ఆర్ఐ పద్మయ్య, దేవదాస్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు క్యాషనూరి జగదీశ్వర్ ప్రత్యేక అర్చన నిర్వహించి అమ్మవారి చిత్రాన్ని బహుకరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువా కప్పి తహసీల్దార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షులు వంగమల్లయ్య, ప్రధాన కార్యదర్శి శివనీతి అమరేందర్, కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 27 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉద్యోగులు సాంప్రదాయక దుస్తులు ధరించి పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో కార్యాలయం ఆవరణలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు కోలాటాలు వేస్తూ ఆడుతూ పాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఎంతో పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారన్నారు.

# భగత్ సింగ్ కలలు కన్న సమ సమాజ స్థాపనకు యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ**

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 27: భగత్ సింగ్ కలలు కన్న సమ సమాజ స్థాపనకు యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాళంగి హరికృష్ణ పిలుపునిచ్చారు.కొత్తగూడెంలో జరిగిన భగత్ నూట పద్దెనిమిదవ జయంతి కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు.స్వాతంత్ర్యం పట్ల స్పష్టమైన అవగాహనతో భగత్ సింగ్ పోరాటం చేశాడని అన్నారు. దేశానికి కావాల్సింది రాజకీయ స్వాతంత్ర్యం కాదని ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడే ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతుకుతారని మనదే భగత్ సింగ్ స్వాతంత్రం పట్ల తన వైఖరిని ప్రకటించాలని తెలియజేశారు. కానీ నేటి పాలకులు స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ ఈ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ నూటికి 90 శాతం మంది ప్రజలను పేదరికంలోకి నెట్టివేసే విధానాలు అవలంబిస్తున్నారని వారు ఆరోపించారు. యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సంపదను నాశనం చేస్తున్నారని వారు విమర్శించారు. కులమత ప్రాంత రాజకీయాలు పెరిగిపోయాయని, ఈ రాజకీయాల వల్ల యువత పెడదారి పడుతున్నారని, అందుకే స్వచ్ఛమైన రాజకీయాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల కోసం కొట్లాడేందుకు యువత పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

విద్య ఉపాధి ఉద్యోగాల కోసం యువత పోరాటాలకు రావాలని, యువతను పెడదారి పట్టించేందుకు సినిమాలు, సీరియల్స్, బెట్టింగ్ యాప్లు, సోషల్ మీడియా లాంటివి, వీటితో పాటుగా మద్యం మాదక ద్రవ్యాలు గుట్కా లాంటివి జీవితం చెడగొడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాల్లో కొచ్చి విద్యా ఉపాధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్ మోహన్ సింగ్ ఉప్పెర్ల ప్రశాంత్ సతీష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## సద్దులబతుకమ్మకు ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం

**మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు**

**మాజీ కౌన్సిలర్ రమేష్**



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: నందికొండ మున్సిపాలిటీలో సద్దులబతుకమ్మ సంబరాల కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు కి వినతిపత్రం మాజీ కౌన్సిలర్ రమేష్ జి, అందజేశారు.శనివారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయతి జానకి రెడ్డి,చంద్రమౌళి నాయక్ తో కలిసి,బతుకమ్మ సంబరాలను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ చింత వేణు,కు మాజీ కౌన్సిలర్ రమేష్ జి వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 30 న మంగళవారం సాయంత్రం హిల్ కాలనీ లో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సద్దుల బతుకమ్మను ఏర్పాటు చేయాలి,ఈ బతుకమ్మ వేడుకలు పట్టణంలో మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు కావున సత్యనారాయణ స్వామి ఆలయంలో తగు ఏర్పాట్లను చెయ్యాలని ఆయన కోరారు, అలాగే బతుకమ్మ నిమజ్జనాలకు డౌన్ పార్క్ లాంచి స్టేషన్ కృష్ణానది తీరాన నిమర్జనాలకు తగు లైటింగ్ ఏర్పాట్లు చేయవలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి, చంద్రమౌళి నాయక్,లు ఉన్నారు.

## కోనరావుపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా :సెప్టెంబర్ 27: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలలోని కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కిషాన్ రెడ్డి,మెరుగు లక్ష్మణ్, నిజామాబాదు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దుంపేట రాజేశం,సకినాల నర్సింగమ,మంద రెడ్డి, ముదం ప్రవీణ్,స్టీవెన్,తిరుపతి రెడ్డి తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## దసరా వేడుకలకు ముస్తాబైన కన్యకా పరమేశ్వర దేవాలయం

**రాజరాజేశ్వరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**




నాగార్జునసాగర్ సెప్టెంబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి : దసరా వేడుకలకు పైలాన్ కాలనీలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ముస్తాబయి ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక నాగార్జునసాగర్ పైలన్ కాలనీ శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు,శనివారం ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పలపాటి దత్తు ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి అవతారంలో అమ్మవారిని అలంకరించారు.

ఈనేపథ్యంలో పట్టణప్రజలకు అమ్మవారు రాజరాజేశ్వరి అవతారంలో దర్శనమిచ్చారు,ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజుకు ఒక అవతారంలో అమ్మవారిని అలంకరిస్తున్నారు,ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది,రాజరాజేశ్వరి అవతారంలో ఉన్న అమ్మవారిని ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను పొందుతున్నారు,ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఈ వేడుకల్లో స్థానిక భక్తులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి

**సద్దుల బతుకమ్మ పండుగలో ఎలాంటి అసౌకర్యం కలగవద్దు**

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఏర్పాట్లను సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి అధికారులతో మాట్లాడుతూ బతుకమ్మ ఏర్పాట్ల విషయంలో మహిళలకు ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేశారు.ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మరియు మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, తాజా మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి రవీందర్, పెరుమండ్ల శ్రీనివాస్,అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 27: దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు.

అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది.

ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌కు నూతన శోభను తెచ్చేందుకు కృషి చేస్తా

**– పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 27 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణానికి నూతన శోభను తీసుకువచ్చేందుకు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలతో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పూసల రోడ్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన రోడ్డు, డివైడర్, సెంటర్ లైటింగ్ ను, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ నుండి పూసల రోడ్డు వరకు నూతనంగా రెండు కోట్ల యాభై లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టామని త్వరలోనే అంబేద్కర్ చౌరస్తా నుండి గట్టిపల్లి రోడ్డు వరకు మున్సిపల్ నుండి చెరువుగట్టు వరకు, చెరువు కట్ట నుండి గట్టపల్లి రోడ్డు వరకు పూర్తిస్థాయిలో కోట్లాది రూపాయలతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆధునికరించి ఫౌంటెంట్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. చెరువు కట్టను సైతం తొమ్మిది కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. హైలాండ్ లను ఏర్పాటు చేసి సుల్తానాబాద్ అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. సుల్తానాబాద్ ను గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందని గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు సుల్తానాబాద్పై సవతి తల్లి ప్రేమను చూపారని రాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి పనిని చేపట్టి తీరుతానన్నారు. సుల్తానాబాద్ లో ఉన్న కార్యాలయాలను తరలించకపోయారని ప్రస్తుతం ప్రతి




కార్యాలయాన్ని సుల్తానాబాద్ కు తీసుకువచ్చే విధంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు పదిహేను కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి పరచామని మరో పదిహేను కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగిందని త్వరలోనే సుల్తానాబాద్ మున్సిపాలిటీ మరో పదిహేను కోట్లు ఇచ్చేందుకు అంగీకరించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయి రి మహేందర్, కాంగ్రెస్ నాయకులు డి దామోదర్ రావు. అబ్బయ్య గౌడ్, పన్నాల రాముడు, చిలుక సతీష్, అమీర్ శెట్టి రాజలింగం, అమీర్ శెట్టి తిరుపతి, మహ్మద్ రఫీ,చింతల రాజు,, కుమార్ కిషోర్, దున్నపోతుల రాజయ్య,, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, తొ గ్రి కొండ ప్రభాకర్, కోట శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ గజ బీమ్ కార్ జగన్, తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

## పడకేసిన పారిశుద్ధ్యం గాలికి వదిలేసిన మూత్రశాలలు పట్టించుకోని సిబ్బంది

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చిన్నపాటి వర్షానికి ఊరుస్తున్న ఐఓసి బిల్డింగ్**



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ వద్ద నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కార్యాలయ కాంప్లెక్స్ లో మూత్రశాలలు దుర్వాసనతో, చేత్తా చేదారం నిండి కనీసం మరుగుదొడ్లలో నీరు కూడా లేని పరిస్థితుల్లో నుండి కంపు కొడుతున్నాయి. ఈ సందర్భంగా ఇంటిగ్రెటెడ్ కార్యాలయ కాంప్లెక్స్ లో కార్యాలయాలకు వచ్చే ప్రజలు, సిబ్బంది కోసం నిర్మించిన మూత్రశాలలు మరుగుదొడ్లు పర్యవేక్షణ కరువై చెత్తాచెదారం నిండి దుర్వాసనతో కనీసం మరుగుదొడ్లలో నీటి వసతి కూడా లేని పరిస్థితిలో దర్శనమిస్తున్నాయి. కార్యాలయాలకు వచ్చే ప్రజలు సిబ్బంది అత్యవసర పరిస్థితులో మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారని, అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐఓసీ బిల్డింగ్ లో ఎక్కడ చూసిన వర్షాలకు మొత్తం ఊరుస్తున్నది,స్లాబ్ బిచ్చలు ఊడి కింద పడుతున్నాయి. ఇప్పటికైనా ఐఓసీ బిల్డింగ్ లో ఉన్న మూత్రశాలలను బాగు చేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కార్యాలయాలకు వచ్చే ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా కొద్దిరోజుల క్రితం కట్టిన ఈ ఐఓసీ బిల్లింగ్ చిన్నపాటి వర్షానికి పూరుస్తుండడం వల్ల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు పెచ్చులూడిపోవడం గోడలు గోడలు తడిగా అవ్వడం వలన ఎప్పుడు ఊడిపోతాయో ఎప్పుడు కూలిపోతాయో తెలివైన పరిస్థితిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు నాణ్యత లేకుండా కట్టిన కాంట్రాక్టర్ పై



చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని ప్రజలకు ఉపయోగకరమైన మూత్రశాలలను శుభ్రపరచి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గోవిందాపురం యువతి డీపీఓగా ఎంపిక



బోనకల్లు: బోనకల్లు మండలం గోవిందాపురం.ఎ గ్రామానికి చెందిన యువతి బాగం నిఖిలశ్రీ ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ప్రతిభను చాటి జిల్లా పంచాయతీ అధికారిగా ఎంపికయ్యారు. 92వ ర్యాంక్ సాధించిన నిఖిలశ్రీ జోన్-1లో డీపీఓగా ఎంపికయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమె శనివారం అందుకున్నారు. ఆమె తండ్రి బాగం రామచంద్ర(రాము) కుటుంబం వ్యాపార నిమిత్తం విజయవాడలో స్థిరపడ్డారు. ఆమె విద్యాభ్యాసం అంతా కొండపల్లి, విజయవాడలో సాగింది. ఎంఏ సోషియాలజీ చేసిన నిఖిల యూజీసీలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నూ సాధించారు. తన తండ్రి ప్రోత్సాహమే తన విజయానికి కారణమని ఆమె వివరించారు.

## గుండెపోటుతో విశ్రాంత న్యాయమూర్తి మృతి



బోనకల్లు: బోనకల్లు మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన విశ్రాంత న్యాయమూర్తి మాదినేని రాధాకృష్ణ(67) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. సీపీఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ ఐదుగురు కుమారుల్లో రెండో వాడైన రాధాకృష్ణ మధిర, వికారాబాద్, నాంపల్లి సెషన్స్ కోర్టు జడ్జిగా, వికారాబాద్, హైదరాబాద్ వినియోగదారుల ఫోరం జడ్జిగా పనిచేశారు. రాధాకృష్ణకు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. వారు అమెరికాలో నివాసం ఉంటున్నారు. రాధాకృష్ణ మృతిపట్ల సీపీఎం నాయకులు పలువురు సంతాపం తెలిపారు.

# పువ్వులని దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**

**జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్**

**పాల్గొన్న ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలు**




హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వేడుకగా మహిళల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా మహిళలను శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, పువ్వులని దేవుళ్ళుగా పూజించే పండుగ ప్రపంచంలో ఒక బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు మరియు జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు మరియు ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొంటూ జిల్లాలోని ఉద్యోగులందరం జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారూ. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధికారులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు బైరీ సోమయ్య, డాక్టర్ ప్రవీణ్,పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్,శ్యామ్ సుందర్, మాధవ రెడ్డి, వాసం శ్రీనివాస్,రాజ్యలక్ష్మి,బోనాల మాధవి, మల్లారం అరుణ, పావని, జ్యోత్స్న, రజిత, సరస్వతి, శ్రీలత, రాజమణి, యమున,ఇందిరా ప్రియ దర్శిని,విజయ లక్ష్మీ, కత్తి రమేష్,రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, రాజీవ్, అనూప్ , ప్రణయ్, పృథ్వీ, నిఖిల్, అనిల్ రెడ్డి, రాజమణి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నిజమైన తెలంగాణ యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ**

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 28 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ టి. మల్లికార్జున్ గౌడ్ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ తెలంగాణ కోసం పోరాడాడని అన్నారు. కమిషనర్ టీ. మల్లికార్జున్, గ్రంథాలయ చైర్పర్సన్ కేడం లింగమూర్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , మాజీ కౌన్సిలర్ కోమటి స్వర్ణలత సత్యనారాయణ, చిత్తారీ రవీందర్, బూరుగు కిష్టస్వామి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే): దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని తిలక్ నగర్ అభయ కనకదుర్గ మండపంలో లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ జి రాజు ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేణిగుంట్ల పోచయ్య, మాణిక్యాల మల్లేష్, తుంగ వెంకటేష్, రేణు కుంట్ల కొమురయ్య, రేణిగుంట్ల చంద్రయ్య, యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సువర్ణపురంలో ఉచిత వైద్య శిబిరం

ముదిగొండ మండలం సెప్టెంబర్ 27 వాయిస్ టుడే : యంగ్ డైనమిక్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం సాయంత్రం సువర్ణపురం స్కూల్ సెంటర్ అమ్మవారి సన్నిధి నందు ఉచిత షుగర్ మరియు బీపీ టెస్టులు డాక్టర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య నిర్వాహకులు అమరబోయిన వీరబాబు, అప్పారావు ఆధ్వర్యంలో ప్రజలందరికీ టెస్టులు నిర్వహించి తగిన రిపోర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ- సభ్యులు గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది ఇ.గీత, ఎం.నీలిమ, సిహెచ్.కావేరి, జె.అనిత తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో శనివారం తిలక్ నగర్ 14 వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన జడ కోటమ్మ, కొన్ని నెలల క్రితం ప్రైవేట్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ చేయించుకోగా వారి కుటుంబానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 60,000 వేల రూపాయల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆదేశానుసారం, 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్, పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా, చేతుల మీదుగా బాధితురాలికి చెక్కును అందించడం జరిగింది, ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు యోహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు 14వ వార్డులో 25 చెక్కులకు మంత్రి ఉత్తమ్ సహాయంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు ఇప్పించడం జరిగిందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, మరియు ఇతర ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతున్నందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లాంటి గొప్ప నాయకుడు మనకు ఉండటం మన అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో .పెద్దారపు రామకృష్ణ, ఇందిరాల రాధా, మువ్వ బాబు, వడ్లానపు, అంజలి, సరస్వతి, నాగమణి, కోటేశ్వరి, లక్ష్మి , గౌస్య, చాందిని, రవళి, వెంకటలక్ష్మి, ఎంకమ్మలి పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన మైసమ్మ తల్లి



మహబూబ్నగర్ జిల్లా వాయిస్ టుడే సెప్టెంబర్ 27: (జడ్చర్ల)నవాబుపేట్ మండలం పరిధిలో ఉన్న పర్వతాపూర్ దేవాలయంలో శనివారం శ్రీశ్రీ లలితా దేవి అవతారంలో అంగరంగ వైభవంగా అలంకరించారు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అమ్మవారిని దర్శించుకున్నారు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ శ్రీశ్రీ లతమ్మ దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.